సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

మార్చ్ 14, 2019

## వ్యవస్థాత్మకంగా ముఖ్యమైన దేశీయ బ్యాంకుల (డి-ఎస్ఐబి) 2018 జాబితాను భారతీయ రిజర్వు బ్యాంకు విడుదల చేసింది

ఎస్.బి.ఐ, ఐసిఐసిఐ మరియు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకులు, గత సంవత్సర అదే బకెట్ ప్రమాణంగా, వ్యవస్థాత్మకంగా ముఖ్యమైన దేశీయ (డి-ఎస్ఐబి) బ్యాంకులు గా గుర్తించబడుతున్నాయి. డి-ఎస్ఐబిల కోసం అదనపు కామన్ ఈక్విటీ టైర్ 1 (సిఇటి 1) అవసరం ఇప్పటికే ఏప్రిల్ 1, 2016 నుండి దశలవారీగా ఉంది మరియు ఇది ఏప్రిల్ 1, 2019 నుండి పూర్తిగా అమలులోకి వస్తుంది. అదనపు సిఇటి 1 అవసరం, మూలధన పరిరక్షణ బఫర్‌తో పాటు అదనంగా ఉంటుంది.

డి-ఎస్ఐబిల యొక్క నవీకరించబడిన జాబితా క్రింది విధంగా ఉంది-

| **బకెట్** | **బ్యాంకులు** | **2018-19 ఆర్థిక సంవత్సరానికి రిస్క్ వెయిటెడ్ ఆస్తుల (ఆర్‌డబ్ల్యుఎ) శాతంగా అదనపు కామన్ ఈక్విటీ టైర్ 1 అవసరం** | **ఏప్రిల్ 1, 2019 నుండి వర్తించే అదనపు కామన్ ఈక్విటీ టైర్ 1 అవసరం (దశల వారీ అమరిక ప్రకారం)** |
|---|---|---|---|
| 5 | - | 0.75% | 1% |
| 4 | - | 0.65% | 0.80% |
| 3 | భారతీయ స్టేట్ బ్యాంకు | 0.45% | 0.60% |
| 2 | - | 0.30% | 0.40% |
| 1 | ఐసిఐసిఐ బ్యాంకు<br>హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు | 0.15% | 0.20% |

### నేపధ్యం:

వ్యవస్థాత్మకంగా ముఖ్యమైన దేశీయ బ్యాంకుల (డి-ఎస్ఐబి) తో వ్యవహరించడానికి ముసాయిదాను భారతీయ రిజర్వు బ్యాంకు జూలై 22, 2014 న జారీ చేసింది. డి-ఎస్ఐబి ఫ్రేమ్ వర్క్ ప్రకారం, డి-ఎస్ఐబిలుగా నియమించబడిన బ్యాంకుల పేర్లను 2015 నుండి భారతీయ రిజర్వు బ్యాంకు బహిర్గతం చేయాలి మరియు వాటి వ్యవస్థాత్మక ప్రాముఖ్యత స్కోర్‌లను (SISs) బట్టి తగిన బకెట్లలో ఉంచాలి. డి-ఎస్ఐబి లో ఉంచిన బకెట్ ఆధారంగా,

అదనపు సాధారణ ఈక్విటీ అవసరం దీనికి వర్తింపచేయాలి. ఒకవేళ భారతదేశంలో శాఖ కలిగి ఉన్న ఒక విదేశీ బ్యాంకు, వ్యవస్థాత్మకంగా ముఖ్యమైన ప్రపంచ బ్యాంక్ (జి-ఎస్ఐబి) అయితే, ఇది జి-ఎస్ఐబికి వర్తించే విధంగా, భారతదేశంలో అదనపు సిఇటి 1 క్యాపిటల్ సర్‌చార్జిని నిర్వహించాలి, దాని రిస్క్ వెయిటెడ్ ఆస్తులకు (ఆర్‌డబ్ల్యుఎ) భారతదేశంలో అంటే హెూమ్ రెగ్యులేటర్ సూచించిన అదనపు సిఇటి 1 బఫర్ (మొత్తం) భారతదేశం ఆర్‌డబ్ల్యుఎ చేత గుణించబడిన ఏకీకృత గ్లోబల్ గ్రూప్ పుస్తకాల ప్రకారం మొత్తం ఏకీకృత గ్లోబల్ గ్రూప్ ఆర్‌డబ్ల్యుఎ ద్వారా విభజించబడినట్లుగా.

అధిక మూలధన అవసరాలు ఏప్రిల్ 1, 2016 నుండి దశలవారీగా వర్తిస్తాయి మరియు ఏప్రిల్ 1, 2019 నుండి పూర్తిగా అమలులోకి వస్తాయి. నాలుగు సంవత్సరాల దశ-కాల వ్యవధిలో వేర్వేరు బకెట్లకు అదనపు సాధారణ ఈక్విటీ అవసరం క్రింద ఇవ్వబడింది:

| **బకెట్** | **ఏప్రిల్ 1, 2016** | **ఏప్రిల్ 1, 2017** | **ఏప్రిల్ 1, 2018** | **ఏప్రిల్ 1, 2019** |
|---|---|---|---|---|
| 5 | 0.25% | 0.50% | 0.75% | 1.00% |
| 4 | 0.20% | 0.40% | 0.60% | 0.80% |
| 3 | 0.15% | 0.30% | 0.45% | 0.60% |
| 2 | 0.10% | 0.20% | 0.30% | 0.40% |
| 1 | 0.05% | 0.10% | 0.15% | 0.20% |

డి-ఎస్ఐబి ఫ్రేమ్ వర్క్ లో సమకూర్చిన పద్ధతి మరియు మార్చి 31, 2015, మార్చి 31, 2016 నాటికి బ్యాంకుల నుండి సేకరించిన డేటా ఆధారంగా, భారతీయ స్టేట్ బ్యాంకు మరియు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్‌ను వరుసగా ఆగస్టు 31 2015 మరియు ఆగస్టు 25, 2016న డి-ఎస్ఐబిలు గా భారతీయ రిజర్వు బ్యాంకు ప్రకటించింది. మార్చి 31, 2017 నాటికి బ్యాంకుల నుండి సేకరించిన డేటా ఆధారంగా, భారతీయ స్టేట్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ మరియు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు లిమిటెడ్లను, డి-ఎస్ఐబిలుగా సెప్టెంబర్ 04, 2017 న భారతీయ రిజర్వు బ్యాంకు ప్రకటించింది. మార్చి 31, 2018 నాటికి బ్యాంకుల నుండి సేకరించిన డేటా ఆధారంగా ప్రస్తుత నవీకరణ చేయబడింది.

ఇంకా డి-ఎస్ఐబి ఫ్రేమ్ వర్క్ ప్రకారం "*బ్యాంకుల వ్యవస్థాత్మక ప్రాముఖ్యతను అంచనా వేయడానికి మరియు డి-ఎస్ఐబిలను గుర్తించడానికి అనుసరించే పద్ధతి, క్రమంగా సమీక్షించబడుతుంది. ఏదేమైనా, ఈ సమీక్ష కనీసం మూడు సంవత్సరాలకు ఒకసారి ఉంటుంది*". ప్రస్తుత సమీక్ష మరియు క్రాస్ కంట్రీ పద్ధతుల విశ్లేషణ, ఇప్పుడు వున్న ఫ్రేమ్ వర్క్ లో ఎటువంటి మార్పును కోరదు.

**జోస్ జె. కట్టూర్**
*చీఫ్ జనరల్ మేనేజర్*

**పత్రికా ప్రకటన: 2018-2019/2191**